ప్రజాశక్తి

మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు




శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఎన్నికల తుదిపోరుకు సిద్ధం..!

సార్వత్రిక ఎన్నికల్లో తుది పోరుకు సిద్ధమయ్యారు. సోమవారం జిల్లా వ్యాపితంగా నామినేషన్ల ఉప సంహరణ జరిగింది. పార్లమెంట్, అసెంబ్లీకి నామినేషన్లు వేసిన 16 మంది తమ నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. ఎక్కువ మంది ఇంటిపెండెంట్‌లు రంగంలోనే ఉన్నారు. పార్లమెంట్ నుంచి 14 మంది బరిలో నిలిచారు. ఎన్నికల అధికారులు వారికి గుర్తులు కేటాయించారు. ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 115 మంది అభ్యర్థులు తుదిపోరులో నిలిచారు. కావలిలో ఇండిపెండెంట్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పోటీలో ఉన్నారు. రెండు, మూడు ధరఖాస్తులు చేసిన వారు. కుటుంబ సభ్యులతో దరఖాస్తు చేయించిన వారు తమ నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. నేటి నుంచి ప్రచారాన్ని ఉధృతం చేయనున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, వైసిపి, టిడిపి, సిపిఎంల అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఇండిపెండెంట్ అభ్యర్థులకు గ్లాస్ గుర్తు కేటాయించారు.

- బరిలో129 మంది
- పార్లమెంట్‌కు 14 మంది అభ్యర్థులు
- 16 నామినేషన్లు ఉప సంహరణ
- ఇండిపెండెంట్లకు గ్లాస్ గుర్తు కేటాయింపులు



జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణ వద్ద నామినేషన్ ఉపసంహరణ చేసుకుంటున్న ఇండిపెండెంట్ అభ్యర్థి వేణుంబాక సునందరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నామినేషన్ల ఉప సంహరణ జరిగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎన్నికల అధికారులు నామినేషన్ తిరస్కరణ కోసం చూశారు.నెల్లూరు పార్లమెంట్ నుంచి మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా కె. రాజు, టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డి ప్రధాన పోటీలో ఉన్నారు. వీరు కాకుండా మరో 13 మంది ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల అభ్యర్థులు పోటీలో నిలిచారు. జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్ గుర్తులు కేటాయించారు. సర్వేప ల్లిలో మొత్తం 17 మంది నామినేషన్లు వేయగా, అందులో 13 మంది అర్హత సాధించారు. ఇద్దరు నామినేషన్లు ఉప సంహరణ చేసుకోగ, ప్రస్తుతం 11 మంది బరిలో నిలిచారు. టిడిపి అభ్యర్థిగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైసిపి నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూల చంద్రశేఖర్ నిలిచారు. బిఎస్‌పి నుంచి జానకీ ప్రసాద్ పోటీలో ఉన్నారు. ఇక్కడ ఇండిపెండెంట్ అభ్యర్థికి అధికారులు గ్లాస్ గుర్తు కేటాయించారు. నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు కాగ, మిగిలిన వారు వివిధ పార్టీల తరపున పోటీ చేస్తున్నారు. కావలి నియోజకవర్గం నుంచి 25 మంది నామినేషన్ వేశారు. అందులో 10 నామినేషన్లు తిరస్కరించారు. ఇద్దరు నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. 13 మంది ప్రస్తుతం బరిలో నిలిచారు. టిడిపి అభ్యర్థిగా దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, వైసిపి నుంచి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరి శ్రావణ పోటీలో ఉన్నారు. ఇండిపెండెంట్‌గా పసుపులేటి సుధాకర్ పోటీలో నిలిచారు. ఆయనకు గ్లాస్ గుర్తు కేటాయించారు. నెల్లూరు రూరల్‌లో 13 మంది నామినేషన్ వేయగా, అందులో ఒక్కటి పక్కన .

▶ 2లో



గుర్తులు కేటాయిస్తున్న ఎన్నికల అధికారులు

పార్లమెంట్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

ప్రజాశక్తి-నెల్లూరు

నామినేషన్ల దాఖలు చేసే సమయం, పరిశీలన, ఉపసంహరణ కార్యక్రమాలు పూర్తి కావడంతో నెల్లూరు పార్లమెంట్ స్థానానికి పోటీలో నిలిచిన అభ్యర్థులకు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుర్తుల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో ముందుగా నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గానికి నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను ఎన్నికల పరిశీలకులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కేటాయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం హరినారాయణన్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులు 14 మంది ఎన్నికల్లో పోటీ చేస్తు న్నారన్నారు. కొప్పాల రాజు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు హస్తం గుర్తును, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపికి సైకిల్ గుర్తును కేటాయించాచరు. నాసిన భాస్కర్ బహుజన శ్రామిక పార్టీకి ఏనుగు గుర్తును, వేణుంబాక విజయ సాయి రెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తును, జాజుల సోమశేఖర్ జై భారత్ నేషనల్ పార్టీ కు టార్చి లైట్ ను, తలారి వెంకయ్య

▶ 2లో

'పది' విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి -ఉలవపాడు :ప్రభుత్వ పాఠశాలలో పది పరీక్ష ఫలితాల్లో ప్రయివేటు పాఠ శాలలకు ధీటుగా మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పుర స్కారాలు అంద జేశారు. సోమవారం కందుకూరు డివిజన్ పరిధిలో వివిధ పాఠశాలల ఎంఇఒ ప్రధానో పాధ్యాయులు, ఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌లకు డిఇఒ సమీక్ష నిర్వహించారు. ఉలవపాడు ఎపి మోడల్ స్కూల్ వీరేపల్లి లో 10వతరగతిలో 600/ 587 మార్కులు సాధించిన విద్యార్థిని షేక్. నస్రీన్ కు ప్రతిభా పురస్కారం అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు, షేక్. నస్రీన్ తల్లిదండ్రులను అభినందించారు. మండల విద్యా శాఖ అధికారులు ఎం వి. వి ప్రసాద్ రావు, పి. వి. రమణయ్య ఉన్నారు.'



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్‌లను చంపేశారు.. ▶ 8లో

మహిళా సాధికారతకు కృషి ▶ 8లో

'మేడే'ను విజయవంతం చేయాలి : సిపిఎం ▶ 8లో

'బుర్రా' వినూత్న ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు :

వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు.టీ బంకు వద్ద టీ తాగుతూ వారి సమస్యలు తెలుసు కుంటు న్నారు. ఆ టీ బంకు పక్కనే ఉన్న ఇస్త్రీ షాపు వద్ద ఇస్త్రీ చేస్తూ వారి సమస్యలు తెలుసు కున్నారు. రోడ్డువారిగా తోపుడు బండ్ల మీద పండ్లు ఫలాలు పెట్టుకుని రోజువారి జీవనము కొనసాగిస్తున్న చిరు వ్యాపారులను ప్రేమతో పలకరిస్తూ ముందుకు సాగుతున్నాను.



టీ దుకాణం వద్ద ప్రచారం చేస్తున్న బుర్రా


టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి ఉలవపాడు: :మండలంలోని మన్నేటికోట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆయనపై పూలు చల్లుతూ, అడుగడుగున హారతులు పడుతూ ఊరేగింపుగా గ్రామంలో తిరిగి ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అంకమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు.

▶ 2లో



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు



రూ.1.75 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు :ఎన్నికల కోడ్ అమలవుతున్న కారణంగా పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పోలీసుల తనిఖీల్లో ఎటువంటి రశీదు, ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 1.75 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ మీడియాకు వెల్లడించారు. సోమవారం చెక్‌పోస్టుల వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో చేజర్ల వద్ద రూ. 1,00,000లు, వివి పాళెం ప్రాంతంలో రూ.75 వేలు నగదు స్వాధీనం చేసుకున్నా మన్నారు. అల్లూరు పరిధిలో 11, కొండాపురం పరిధిలో 26, చేజర్ల పరిధిలో 16, కోవూరు ప్రాంతంలో 14, ఎస్‌ఆర్ పురం ప్రాంతంలో 16, ఎఫ్‌జె వాష్ 1700 లీటర్లు, ఎస్ఇబి 324 మద్యం

▶ 2లో

పాతచింతకాయ పచ్చడిలా జగన్ ప్రసంగం

సిఎం హామీలపై ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు

గతంలో ఇచ్చిన హామీలను విస్మరించిన సిఎం జగన్మోహన్‌రెడ్డి కందుకూరులో సభలో చేసిన ప్రసంగం పాత చింతకా యపచ్చడిలా ఉందని టిడిపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. కందుకూరు టిడిపి కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలల కిందట రామా యపట్నం వచ్చినప్పుడు, ప్రజలందరి సాక్షిగా రాళ్లపాడు ఎడమకాలువ, కందుకూరు బైపాస్ రోడ్డు, మున్సిపాలిటీ కోసం ఇచ్చిన హామీలు మీకు గుర్తున్నాయా జగన్ ? మరి వాటి గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నంచారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సంపూర్ణ మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, జనవరి 1న జాబ్ క్యాలెండర్.. ఇలాంటి హామీల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లాలో కలపటంలో మీది పచ్చి మోసం. రాజకీయ ఒత్తిళ్లతోనే అలా చేశామని, ఈ మధ్య కందుకూరు వచ్చిన ఐఎఎస్ అధికారి విజయకుమార్ బహిరంగంగా చెప్పారన్నారు. కంద ుకూరును మళ్లీ ప్రకాశంలో కలుపుతామని బుర్రా చెబుతున్నారు. కందుకూరుకు అన్యాయం చేసింది మీరే ఇప్పుడు మాట మారుస్తోంది మీరే. మీ ద్వంద్వ వైఖరి ప్రజలకు అర్థమైందని చెప్పారు. కందుకూరులో శాంతిభద్రతలకు వచ్చిన డోకా ఏమీ లేదన్నారు. 90 కి పైగా పంచాయతీలకు, ఎవరి సాయం లేకుండా మధుసూదన్ ఒక్కడే తిరగగలిగితే, ఆయన లోకల్ అని ఒప్పుకుంటా. మే 13 తర్వాత వైసీపీ అభ్యర్థిని కలవాలంటే అడ్రస్ వెతుక్కోవాల్సిందేనని నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు ప్రజలు విజ్ఞులు. ఈసారి అంత తేలికగా మోసపోరని తెలిపారు. వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహ కార్యదర్శి కూనం నరేంద్ర, వలేటివారిపాలెం మండల సీనియర్ నాయకులు బండారు సోమరాజు పాల్గొన్నారు.

రూ.1.75 లక్షల నగదు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి :బాటిళ్లను పోలీసులు సీజ్ చేశారన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రూ.50వేలకు మించినగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధవీకరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ విధిగా పాటించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన యెడల సి–విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చు.. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచ ుతామన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఎస్‌టి కాలనీ చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మన్నేరులో అసంపూర్తిగా నిలిచిన చెక్ డ్యామ్ పనులను పూర్తి చేస్తానని గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటు ఇతర సమస్యల పరిష్కారానికి రాబోయే ప్రభుత్వంలో కషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు గొత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 10 కుటుంబాల వారు నాగేశ్వరావు సమక్షంలో టిడిపిలో చేరాయి. కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిరి వెంకటేశ్వర్లు, మన్నేటికోట సర్పంచి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు పులివర్తి బసవ నాయుడు, మాజీ సర్పంచ్ వీరగంధ సత్యనారాయణ ఉన్నారు. **గుడ్లూరు :** గుడ్లూరు మండలం రాళ్లపాడు, గుళ్లపాలెం గ్రామాల్లో కందుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఇంటూరు నాగేశ్వరరావు ఇంటింటి ప్రచారం చేశారు. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అందరికీ అందుబాటులో ఉండి సేవలు చేస్తానన్నారు. మండల టిడిపి అధ్యక్షులు జైనిగిర్ల నాగరాజు పాపను బోయిన శ్రీనివాసులు నరసింహ గొంది రాము ఉన్నారు.

మనుబోలు : సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ రజక సంఘం నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. మండలంలోని గొట్లపాలెం గ్రామంలో ఈ ప్రచారం జరిగింది. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి సోమిరెడ్డికి సైకిల్ గుర్తుపై, అదేవిధంగా తిరుపతి పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి వర ప్రసాద్ విజయానికి ఓటు వేసి గెలిపించాలని టిడిపి రజక సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ కోవూరు మధు కోరారు. కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి రజక సీనియర్ నాయకులు గోనెల సిద్ధయ్య, గోనెల శ్రీనివాసులు, ఓజిలి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు ,రవి, సుమ, తలమంచి రమణమ్మ పాల్గొన్నారు.

వెంకటాచలం :సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికే సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉంటాయని సోమిరెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధురెడ్డి తెలిపారు. మండలంలోని నిడిగుంటపాలెం గ్రామంలో సోమవారం తన తండ్రి సోమిరెడ్డికి మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే అమలు చేయబోతున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం సాగింది. ఆమె మాట్లాడుతూ ఏ ఊరికి వెళ్లినా సోమిరెడ్డికి లభిస్తున్న ఆత్మీయత, అభిమానాలే అందుకు నిదర్శనమన్నారు. రాజకీయాలకు అతీతంగా రోజురోజుకూ మద్దతు పెరుగుతుందన్నారు. సోమిరెడ్డికి అదనపు బలం టీడీపీ కూటమి ప్రభుత్వం అమలు చేయబోతున్న పథకాలేన్నారు. కార్యక్రమంలో కుంచి శ్రీనివాసులు యాదవ్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధానకార్యదర్శి రావూరి రాధాకష్ణమనాయుడు, నాయకులు రావూరి పద్మనాభ నాయుడు, అసనాపురం శ్రీనివాసులు, చైతన్యరెడ్డి తదితరులున్నారు.

అనంతసాగరం : మండల కేంద్రంలో సోమవారం బిజెపి, తెలుగుదేశం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులు రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువయ్యాయని ఆయన అన్నారు. టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాజేష్ రెడ్డి, టిడిపి నాయకులు పాత పాటి మధుసూదన్ రెడ్డి, చల్లా శివారెడ్డి, అనంతసాగరం ఎంపిటిసి రాపూరు సుజాతమ్మ, మెటుకూరు మనోజ్‌కుమార్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఅర్బన్ : కూటమి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపుని ఆనం రామ నారాయణరెడ్డి కుమార్తె కైవల్యా రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ నారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఉత్తేజపరుస్తూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డిని, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల తుదిపోరుకు సిద్ధం..!

మొదటి పేజీ తరువాయి

పెట్టారు. 12 మంది అర్హత సాధించారు. ఒక్కరు నామినేషన్ ఉప సంహరించుకున్నారు. ప్రసుత్తం 11 మంది బరిలో నిలిచారు. టిడిపి అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైసిపి నుంచి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి ఫయాజ్ పోటీలో ఉన్నారు. ఇక్కడ నుంచి ఎక్కువ మంది ఇండిపెండెంట్లు రంగంలో నిలిచారు. నెల్లూరు నగరం నుంచి 26 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 8 మంది నామినేషన్లు తిరస్కరించారు. 18 మంది అర్హత సాధించారు. ఇందులో ముగ్గురు నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. ప్రస్తుతం నగరం నుంచి 15 మంది పోటీలో నిలిచారు. సిపిఎం నుంచి మూలం రమేష్, టిడిపి నుండి పి. నారాయణ, వైసిపి నుంచి ఖలీల్ అహ్మద్, మధ్య ప్రధాన పోటీ నెలకొంది. కందుకూరు నియోజకవర్గంలో అత్యధికంగా 25 నామినేషన్లు దాఖలుచేశారు. ఒక్కటి తిరస్కరించారు. . 24 మంది అర్హత సాధించారు. అందులో ఇద్దరు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ప్రసుత్తం పోటీలో 22 మంది నిలిచారు. టిడిపి నుంచి ఇంటూరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నుంచి గౌస్‌మొహీద్దీన్ , వైసిపి నుంచి బుర్రా మధుసూధన్‌యాదవ్, పోటీలో ఉన్నారు. ఇక్కడ నుంచి అత్యధికంగా ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు. ఉదయగిరిలో 22 నామినేషన్లు వేశారు. 6 తిరస్కరించారు.

16 మంది అర్హత సాధించారు. ఇందులో ఒక్కరు నామినేషన్ ఉప సంహరించుకోగా 15 మంది పోటీ చేస్తున్నారు. అందులో వైసిపి నుంచి మేకపాటి రాజారెడ్డి, కాంగ్రెస్ నుంచి అనిల్‌కుమార్‌రెడ్డి, టిడిపి నుంచి కాకర్ల సురేష్ ప్రధాన పోటీలో ఉన్నారు. 12 మంది వివిధ పార్టీలు, ఇండిపెండెంట్‌లు రంగంలో నిలిచారు. జిల్లాలోనే ప్రధాన పోటీగా చెబుతోన్న కోవూరులో 28 నామినేషన్లు వేశారు. అందులో 9 తిరస్కరించారు. 19 మంది అర్హత సాధించారు. ఆరుగురు నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. ప్రస్తుతం పోటీలో 13 మంది నిలిచారు. ఇక్కడ నుంచి వైసిపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, టిడిపి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నుంచి కిరణ్‌కుమార్‌రెడ్డి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. పది మంది ఇండిపెండెంట్లు, ఇతర పార్టీ లనుంచి బరిలో ఉన్నారు. ఆత్మకూరులో 15 మంది నామినేషన్లు వేశారు. అందులో 2 తిరస్కరించారు. 13 మంది అర్హత సాధించారు. ఒక్కరు కూడా నామినేషన్లు ఉపసంహరించుకోలేదు. అందరూ పోటీలో నిలిచారు. టిడిపి నుంచి ఆనం రామనారాయణరెడ్డి, వైసిపి నుంచి మేకపాటి విక్రమ్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి చేవూరు శ్రీధర్‌రెడ్డి మధ్య పోటీ నెలకొంది. ఇండిపెండెంట్లు , పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తుది పోరుకు అందరూ సిద్ధం కావడంతో నేటి నుంచి ఎన్నికల ప్రచారాలు ఊపందుకోనున్నాయి. బరిలో ఎవరు ఉంటారో తెలియడంతో అధికారులు పోలింగ్ ప్రక్రియకు సిద్ధమయ్యారు. ఇండిపెండెంట్లు అందరూ గుర్తులను ఎన్నికల అధికారులు కేటాయించారు

పార్లమెంట్

అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

మొదటి పేజీ తరువాయి

:జై భీమ్రావు భారత్ పార్టీకి కోటు గుర్తును, నక్క దినేష్ భారత్ చైతన్య యోజన పార్టీకి చెరుకు రైతు, పుంగనూరు ప్రసన్న గణపతి రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియాకి కత్తెర గుర్తును, మల్లేపల్లి రఘు నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి బకెట్ గుర్తును, మన్నేపల్లి వివేక్ రెవ్యులేషనరీ సోషలిస్ట్ పార్టీకి పారాపలుగు గుర్తును కేటాయించారు. షేక్.మహబూబ్ బాషా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియాకి కుట్టు మిషన్ ను. ముజ్బీర్ రెహమాన్ పిరమిడ్ పార్టీఆఫ్ ఇండియాకు టెలివిజన్ గుర్తును, షేక్. షఫీ అహ్మద్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కు సింహం గుర్తును, కొప్పాల రఘు ఇండి పెండెంట్ అభ్యర్థికి గ్యాస్ సిలిండర్ గుర్తును కేటాయించారు.పరిశీలకులు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదూరియా, రెవెన్యూ అధికారి ఎస్ లవన్న, పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

బిట్రగుంట : పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ఏప్రిల్ 30వ తేదీ నుండి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహి స్తున్నట్లు జెడ్‌పి బాలుర పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'మెట్టుకూరు' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కలిగిరి :మండలంలోని అనంతపురం గ్రామం నుండి సుమారు 400 బైకులతో కలిగిరి మీదుగా వయా నాగిరెడ్డిపాలెం మీదుగా వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు సమీపంలోని నియోజకవర్గం టిడిపి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. కార్యక్రమంలో టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో కలిగిరి ఎంపిపి, ఎంపిటిసిలు సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్‌లు ముఖ్య నాయకులు సుమారు 1000 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్‌ఎలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డిలు కండువాలు కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంతకుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి
3
మంగళవారం 30 ఏప్రిల్ 2024

'ఆనం' హయాంలోనే అభివృద్ధి

ప్రజాశక్తి-మర్రిపాడు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు నియోజక వర్గ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పొంగూరు, కేతిగుంట పంచాయతీలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10యేళ్ళ తర్వాత గ్రామాలకు వచ్చిన అలానే ఉన్నాయన్నారు. జిల్లాలో అన్ని మండలాలు అభివృద్ధి చెందినా మర్రిపాడు మండల పరిస్థితులలో మార్పులు లేవని తెలిపారు. మొదట పడమటి నాయుడుపల్లి రిజర్వాయర్, తరువాత పొంగూరు రిజర్వాయర్ పూర్తి చేయాల్సి ఉండగా పొంగూరు రిజర్వాయర్ పూర్తి కాగా పిఎన్ పల్లి రిజర్వాయర్ పనులు ఆగిపోయాయన్నారు. విదేశాల నుండి తీసుకువచ్చిన మోటార్లు పంపుశెట్లు తుప్పుపట్టాయని తెలిపారు. హై లెవెల్ కెనాల్ పనులు పూర్తయితే ఆనం బలపడతాడని అధికార పార్టీ ఎంఎల్‌ఎలు పనులు నిలిపివేశారని విమర్శించారు. దివంగత మంత్రి ప్రస్తుత ఎంఎల్‌ఎ పదేళ్ల నిర్లక్ష్యం చేశారన్నారు. మొదటి విడత పనులు పక్కన పెట్టి రెండవ ఫేజ్‌లో పనులు చేపట్టారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హై లెవెల్ కెనాల్ పనులు చేపట్టి పూర్తిచేస్తామన్నారు. తాగు, సాగునీరు కష్టంగా ఉంది కనుక తప్పనిసరిగా హైలెవెల్ కెనాల్ పూర్తి చేసి మండలంలోని చివరి ఆయకట్టు వరకూ నీరందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీనిస్తున్నామన్నారు. కావున ఎంఎల్‌ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, వైసిపి నాయకులు మందాడి శ్రీనివాసులు నాయుడు, నాగేళ్ల వెంకటేశ్వర్లు, ఊరిబిండి పెంచల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

: మండలంలోని కంపసముద్రం పంచాయతీ పరిధిలో మండల యువత అధ్యక్షులు చంద్ర. నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి. విక్రమ్‌రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి వేణుంభాక. విజయసాయిరెడ్డిలకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కావలి

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనం టిడిపి అని, ఇంతవరకు అభివృద్ధి జరిగింది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని, జరగబోయేది కూడా తెలుగుదేశం పార్టీతోనే అని, వైఎస్‌ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడా అభివృద్ధి జరగలేదని టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని 9, 10 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలను ఆదుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, యువతకు ఉద్యోగాలు రావాలన్నా, రైతులు కష్టాలు తీరాలన్నా, భావితరాలకు భవిష్యత్ రావాలన్నా మహిళలకు అండగా ఉండే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ఎంఎల్‌ఎ ప్రతాప్‌రెడ్డి ఆరాచకాలు, దోపిడీలు, దుర్మార్గాలకు అంతులేదని, అభివృద్ధి చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహించారన్నారు.

ఉచితంగా ఇసుకను అందిస్తాం..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ



ప్రచారం చేస్తున్న నారాయణ సతీమణి రమాదేవి

వైసిపి ప్రభుత్వం సహజ వనరులను దోపిడీ చేసిందని, సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మార్చిందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు అవసరమైన ప్రతి వ్యక్తికీ ఇసుకను ఉచితంగా అందించి ఆదుకుంటాడని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. 13వ డివిజన్లోని ఆంజనేయ స్వామి గుడి వీధి, బాలాజీ నగర్, నిర్మలనగర్ పలు ప్రాంతాల్లో ఆమె సోమవారం గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని కరపత్రాలు పంపిణీ చేస్తూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పొంగూరు నారాయణలనుగెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఎక్కడ పర్యటిస్తున్న ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఒక్కసారి వైసిపి ప్రభుత్వానికి ఓటు వేసి మోసపోయామని, ఈసారి ఆ తప్పు చేయమని, నిత్యావసర సరుకులు పెట్రోల్, కరెంటు , ఛార్జీలు విపరీతంగా పెంచేశారని మేము ఏం తినాలి, ఎలా బ్రతకాలి అంటూ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇసుక ధరను ఆకాశానికి ఎత్తేసి నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతినిందన్నారు. నాడు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలని,. ఉచితంగా ఇసుకను అందిస్తే నేడు ఈ వైసిపి ప్రభుత్వం ఐదు వేల రూపాయలకి ఇసుకను విక్రయిస్తున్నారని, తద్వారా భవన కార్మికులు, నిర్మాణరంగం పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు నాయుడు ఇసుకను పేదలకు ఉచితంగా అందించి, నిత్యావసర ధరలను కూడా నియంత్రణలోకి తెస్తారన్నారు. నెల్లూరు నగర అభివద్ధి నారాయణకే సాధ్యమన్నారు, వచ్చే ప్రభుత్వంలో నెల్లూరు నగరం నుండి బలమైన ప్రాతినిధ్యం ఉండేలా ఎంపిగా విపిఆర్‌ని, ఎమ్మెల్యేగా నారాయణని మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం



ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి–సీతారామపురం

ప్రతి ఇంటికి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందని మండల వైసిపి నాయకులు తెలిపారు. నో వ ం ఎ ా ం ో ం నీ తా రా వ ం వ ్ర ం లో ని హరిజనవాడలో మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు, మండల పార్టీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో వైసిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వైసిపి ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులను అఖండ మెజారి టీతో గెలిపించాలని వారు కోరారు. రాబోయే ఎన్నికలలో నెల్లూరు ఎంపిగా వెను ంబాక విజయసాయిరెడ్డిని, ఉదయ గిరి ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, సర్పంచులు మునగాల రామచంద్ర రెడ్డి, దుర్గయ్య యాదవ్, చప్పిడి తిరుపతిరెడ్డి, నాయకులు రామ్మోహన్ రెడ్డి, పిడతల ఆనంద్ ప్రసాద్, ప్రభాకర్, ఓబులేసు వెంకటరెడ్డి, మంకెన గిరి, పిడుగు నవీన్, శ్రీహరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో..అరాచకాలు, దౌర్జన్యాలే..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ



ప్రచారంలో వేమిరెడ్డి, నారాయణ, కోటంరెడ్డిలు

ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో అరాచకం, దౌర్జన్యాలు తప్ప అభివృద్ధి శూన్యమని, దీంతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అంధకారంలో నిలిచిపోయిందని నెల్లూరు సిటీ టిడిపి అభ్యర్థి పొంగూరు నారాయణ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో కలిసి ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్లోని ప్రతీ ఒక్క వ్యాపారస్తుడిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ...వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2024లో వచ్చేది మన ప్రభుత్వమేనని...రాగానే మార్కెట్లో నీటి సమస్యతోపాటు...ఇంకా ఏ సమస్యలున్నా మీ అందరితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ విలేకరులతో మాట్లాడుతూ నేను, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కూరగాయల మార్కెట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించామన్నారు. ప్రధానంగా ఇక్కడ వ్యాపారస్తులందరూ నీటి సమస్య అధికంగా ఉందని మా దష్టికి తీసుకువచ్చారన్నారు. మన ప్రభుత్వం రాగానే...ఖచ్చితంగా మార్కెట్లో మీ అందరికి నీటి కనెక్షన్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు ప్రజా పాలన అందించడంతోపాటు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అభివృద్ధి బాట కల్పిస్తామన్నారు. అంతేకాకుండా మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న ఏసీ కూరగాయల మార్కెట్లో నీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అదే విధంగా త్వరలోనే వ్యాపారా స్తులందరితో కూర్చొని మా ట్లాడి... వారి సమస్యలను తెలుసుకొని వాటిని కూడా పరిష్కరించేందుకు కషి చేస్తా మని చెప్పారు. ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని మీ అందరికి తెలిసిందేనన్నారు. రాష్ట్రంలో అభివద్ధి ఉంటేనే వ్యాపారస్తులందరూ సక్రమంగా వ్యాపా రాలు చేసుకునే వెసులు బాటుంద న్నారు. రోడ్లు, నీరు, విద్యుత్, మురుగు కాలువలు ఇవన్నీ ఏర్పాటు చేస్తే సిటీ అభివృద్ధి అవుతుం దన్నారు. అప్పుడు వ్యాపా రాలు బాగా జరుగు తాయని. .అభివద్ధి జరుగుతుం దన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాటా ్లడుతూ మన ప్రభుత్వం రాగానే హోల్ సేల్ వ్యాపారస్తులందరికి బయట మార్కెట్ ఏర్పాటు చేయగలిగితే అది మంచి అవుతుందన్నారు. అధికారం లోకి రాగానే మార్కెట్లోని వ్యాపారాసు ్తలందరితో చర్చించి...వారి సమస్యలన్ని ంటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యాపా రాలు బాగా జరగా లంటే... రాష్ట్రంలో అభివృద్ధి ఉండా లన్నారు. అందుకు చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రూరల్ ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగొద్దు..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పెన్షన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుటూ తిరగవద్దని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఫజలుల్లా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎన్నికల నిబంధనల మేరకు మే నెలకు సంబంధించిన సామాజిక భద్రతా పెన్షన్లు రెండు కేటగిరిలుగా విభజించినట్లు తెలిపారు. డిబిటి సిస్టం ద్వారా లబ్ధిదారుల ఆధార్ కార్డునకు అనుసంధానం కాబడిన బ్యాంక్ ఖాతాలలో జమచేస్తారన్నారు. వికలాంగులు, అనారోగ్యం వల్ల మంచం మీద ఉన్నవారు, వీల్ చైర్స్‌నకు పరిమితం అయిన వారు, సైనిక్ సంక్షేమ పెన్షన్లు పొందుతున్న వారికి సంబంధిత సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకే పెన్షన్లు అందిస్తారన్నారు. బ్యాంకులలో పెన్షన్ నగదు డ్రా చేసుకోని వారికి సహాయం కోసం సచివాలయ సిబ్బందిని, మెప్మా ఆర్.పి.లకు ఆత్మకూరు పట్టణంలోని బ్యాంకుల వద్ద విధుల నందు కేటాయించినట్లు తెలిపారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం

: మండలంలోని శంకర నగరంలో టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు అధికారంలో రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి తమ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ టిడిపి అధికారంలో రావడం తథ్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని ఆమె కోరారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

నిజాయితీగా ఇంటి వద్దకే సంక్షేమ కార్యక్రమాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ అది శేషయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఆత్మకూరు వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ మేకపాటి విక్రమ్ రెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెనుంబాక విజయసాయి రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు శివ కోటారెడ్డీ, ఆంద్రా సుబ్బారెడ్డి, ఆంద్రా రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, తోడేటీ మణి, అబ్దుల్లా, సర్దార్, నజీర్, జమీర్, కలామ్, సయ్యద్ మస్తాన్, షేక్ నజీర్ బాషా, షేక్ ఖాజవలి, ఖాజా రంతుల్లా, కాలేషా, రఫీ, షరీఫ్, మీరా మొహిద్దీన్, బాబు, ముజ్జు భాయ్, కొండా వెంకటేశ్వర్లు, ఈదల కొండయ్య, అనీల్, వంశీ, వార్డు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

: రాష్ట్ర ప్రజలు టిడిపి, జనసేన, బిజెపి కూటమి కల్తీ రాజకీయాలను నమ్మే పరిస్థితుల్లో లేరని, ఒక్క జగన్‌మోహన్ రెడ్డిని ఎదుర్కొందుకు ఇంత మంది ఏకమై వస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డి ఒక్కడూ కాదని ప్రజలంతా ఆయనకు తోడుగా ఉన్నారని. రానున్న ఎన్నికల్లో జగనన్న కోసం ప్రజలే కూటమికి బుద్ధి చెబుతారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సోమవారం అనంతసాగరం మండలం అమనిచిరువెళ్ల. వెంగంపల్లి, కొత్తూరు, ఇనగలూరు, దేవరాయపల్లి బిట్-1, దాపురాళ్లపల్లి, గోగులపల్లి, బీ వడ్డీపాళెం, బీ అగ్రహారం, బొమ్మవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని ప్రజలకు అందజేసిన ఘనత సిఎం జగనన్నకే దక్కుతోందని తెలిపారు. ఐఎబి సమావేశం అనంతరం ముఖ్యమంత్రిని తాను స్వయంగా కలసి ఆరు చేయంసీల నీటిని ఆత్మకూరు నియోజకవర్గ రైతాంగం కోసం మంజూరు చేయించామని, దాంతో తీవ్రవర్షాభవ పరిస్థితుల్లోనూ 30 కాలానికి పైగా రైతులకు సాగునీరు అందిందని వివరించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
మంగళవారం 30 ఏప్రిల్ 2024

వైసిపి సర్పంచ్ సైలెంట్..!

- టిడిపి కేడర్ వెయిటింగ్.



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రచార కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉండాల్సిన వైసిపికి చెందిన ఓ సర్పంచ్ అందుకు భిన్నంగా సైలెంట్ అయ్యారు. ఈ పరిస్థితిని ఎన్నికల్లో తమకు అనుకూలంగా మలచుకోవాలని తెలుగుదేశం కేడర్ కాచుకొని కూర్చోంది. వివరాల్లోకి వెళితే...వైసీపీ నాయకులు, తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాళెం గ్రామ పంచాయతీ సర్పంచ్ కదురు వెంకట సుబ్బయ్య గత కొంత కాలంగా పార్టీ కార్యకలాపాల్లో అంటి అంటనట్లు, ముట్టీ ముట్టనట్లుగా ఉంటు న్నారు. మొదటి నుంచి ఈ పంచాయతీలో వైసీపీ బలంగా ఉంది. ఈ నేపథ్యంలో గత పంచాయతీ ఎన్నికల్లో వెంకట సుబ్బయ్య సర్పంచ్‌గా ఏకగ్రీవమయ్యారు. పంచాయతీ ఎన్నికలు జరిగినప్పటి నుంచి స్థానిక వైసిపి నాయకులు తిరవళ్లూరు ఈశ్వరయ్య, సర్పంచ్ వెంకట సుబ్బయ్యలు కలిసి కట్టుగా పార్టీ కార్యకలాపాల్లో ఎంతో చురుకుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. అంతేకాకుండా పంచాయతీని అభివృద్ధి చేసే విషయంలో కూడా ఈ ఇద్దరిది ఒకే మాట ఒకే బాట అన్న చందంగా ఉండే వారు. అయితే కారణం ఏమిటో తెలియదు గానీ ఇటీ వల వీరి మధ్య చిన్న గ్యాప్ వచ్చింది. ఈ అదను కోసమే ఎదురు చూస్తున్న తెలుగు తమ్ముళ్లు దొరికిందిరా సందు అని ఏ మాత్రమూ ఆలస్యం చేయకుండా పొగరాజేశారు. ఫలితంగా వీరిద్దరి మధ్య గ్యాప్ మరింతగా పెరిగింది. ఈ విషయం తెలుసుకుని ఉలిక్కిపడ్డ వైసిపి అధిష్టానం సర్పంచ్ వెంకట సుబ్బయ్యను, ఈశ్వరయ్యలను పిలిపించి సర్దుబాటు ప్రయత్నాలు కూడా చేసింది. అనంతరం ఏమైందో తెలియదు గానీ సర్పంచ్ వెంకట సుబ్బయ్య మళ్లీ మౌనవ్రతం పాటిస్తూవస్తున్నారు. సరిగ్గా ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో సర్పంచ్ వెంకట సుబ్బయ్య పార్టీ కార్యాలయంకు దూరంగా ఉంటుండడం వైసిపి కేడర్‌ను, కార్యకర్తలను ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా ఈ ప్రభావం ఎన్నికల ఫలితాలపై పడే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో వైసిపి అధిష్టానం వీరి మధ్య సయోధ్యకు అవసరమైన చర్యలు తీసుకొంటుందా..? లేదా వారిమానాన వారిని వదిలేస్తుందా..? అని తెలుగు తమ్ముళ్ల అత్యంత ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-మర్రిపాడు

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలయిందని పొంగూరు గ్రామ టిడిపి నాయకులు ఏలూరు రామ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరుకు ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇద్దరికీ సీట్లు కేటాయించినందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. 2009లో ఆనం ఆత్మకూరు ఎంఎల్ఎగా గెలిచి ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఆత్మకూరు అభివృద్ధి కోసం రూ.3600 కోట్లు మంజూరు చేయగా, వైసిపి ఎంఎల్ఎలు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. వీరిద్దరూ అభివృద్ధికి చిహ్నం అని కొనియాడారు. ఆనం అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే ఆనం అన్నారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందు తాగునీటిలో ఫ్లోరిన్ సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక వాటర్ ప్లాంట్లు, పాఠశాల భవనాలు, ఆసుపత్రులు పలు సేవా కార్యక్రమాలు చేసిన నిస్వార్థ ప్రజాసేవకుడన్నారు. ఎంపిగా విజయం సాధించిన తర్వాత నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందుతుందిని పేర్కొన్నారు. విజయ సాయిరెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఉండి జిల్లాకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, అటువంటి వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఆనం హయాంలో వంద పడకల ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల,



మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

నాలుగు లైన్ల రోడ్లు, పెన్నా బ్రిడ్జి, సోమశిల హై లెవెల్ కెనాల్ తీసుకురాగా, రూ.800కోట్లతో కెనాల్ మొదటి దశ పనులు 80శాతం పనులు పూర్తయ్యాయన్నారు. భూ నిర్వాసితులకు ప్రభుత్వం నగదును అందజేశారన్నారు. దివంత మంత్రి గౌతమ్‌రెడ్డి, ప్రస్తుత ఎంఎల్ఏ హయాంలో రైతులకు ఎటువంటి సహకారం లేదన్నారు. రాష్ట్రం కకావికలమైందని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరముందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా దృక్పథంతో పంటలు దెబ్బతిన్న కౌలు రైతులను సొంత నిధులు అందజేసి వారి కన్నీరు తుడిచారని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయనవెంట ఊరుబిండి పెంచల్ రెడ్డి, ఏలూరు రమణయ్య, ఏలూరు శివ, రామచంద్రయ్య, కొమ్మి అంకయ్య, ముత్తినేని మల్లేష్, సోంపల్లి దినేష్, గుర్రం వెంకటేశ్వర్ల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటి సుధాకర్‌కు కలిసొచ్చిన గుర్తు 'గాజు గ్లాస్'





ప్రజాశక్తి-కావలి

స్వతంత్ర అభ్యర్థిగా కావలి అసెంబ్లీ నియోజక వర్గ బరిలో ఉన్న పసుపులేటి సుధాకర్‌కు ఎన్నికల సంఘం "గాజు గ్లాస్" గుర్తును కేటాయించింది. గత శాసన సభఎన్నికల్లో సుధాకర్ జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీచేసి, 10వేలకుపైగా ఓట్లను సాధించారు. అప్పటి జనసేన గుర్తు కూడా "గాజు గ్లాసు". మళ్ళీ ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తుంటే ఇప్పుడు కూడా "గాజు గ్లాసు" గుర్తును కేటాయించడం సుధాకర్‌కు కలిసొచ్చిన అంశం లాంటిదే.! పైగా ఎన్.డి.ఎ. కూటమిలో జనసేన పార్టీ భాగస్వామిగా ఉంది. జనసిన పార్టీ అభ్యర్థులు రంగంలో ఉన్నచోట గాజు గ్లాసు గుర్తునే కేటాయించారు. ఈ నేపథ్యంలో ఈ గాజు గ్లాసు గుర్తు ఎన్.డి.ఎ. అభ్యర్థి కొంప ముంచేట్లు ఉందని, జనసేన పార్టీ అభిమానులు అలవాటు ప్రకారం "గాజుగ్లాసు" మీదనే ఓట్లు వేసేస్తారని ప్రజలు వ్యాఖ్యనిస్తున్నారు. ఇక పసుపులేటి శిబిరంలో గాజు గ్లాసు గుర్తు కేటాయింపుపై సంబరాలు చేసుకుంటున్నారు.



'పసుపులేటి'కి మద్దతు..

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. ఇప్పటికే అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిల నుంచి భారీ ఎత్తున నేతలు, కార్యకర్తలు, పార్టీల మద్దతుదారులు పసుపులేటికీ జై కొడుతున్నారు. తాజాగా సోమవారం బోగోలు మండలం కోవూరు పల్లి పంచాయతీకి అంబేద్కర్ నగర్‌కు చెందిన 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి పసుపులేటి సుధాకర్‌కు మద్దతు పలికారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజల పక్షాన తాను పోటీ చేస్తున్నానని, కచ్చితంగా ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి కావలి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసుకుంటామని పసుపులేటి సుధాకర్ ప్రకటించారు.



వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 40వ వార్డులో వార్డు ఇన్‌ఛార్జ్ దేగా రాము ఆధ్వర్యంలో సోమవారం ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వార్డుకు చేరుకోగా, వార్డు మహిళలు మంగళహారతులతో గజమాలతో స్వాగతం పలికారు. ముఖ్యంగా అవ్వాతాతలు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పై వారికి ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకోవాలన్నారు. వైసిపి ఎంఎల్ఏ, ఎంపి అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల పరిధిలోని రాజువారి చింతలపాలెం, తుమ్మలపెంట, కొత్తసత్రం గ్రామాల్లో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు శిష్యుడు మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం ఓటర్లను అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఎస్‌సి ఎస్‌టి కాలనీలో ఇంటింటికీ తిరిగి ఈ ఐదేళ్ల కాలంలో కావలి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ సామాన్యుల సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకోవాలన్నారు. వైసిపి ఎంఎల్ఏ, ఎంపి అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్ఏ రామిరెడ్డి

రామిరెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి-కావలి : 26వ వార్డు జనతాపేట ప్రాంతంలో సోమవారం ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంఎల్ఏ కుమార్తె సంహిత, అల్లుడు అఖిలేష్ రెడ్డి ఇంటింటికి తిరిగి వైసిపికి మద్దతు ఇచ్చి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రతాప్ కుమార్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరి అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి తెచ్చుకోవాలని ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఓట్లను అభ్యర్థించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్, వార్డ్ ఇన్‌ఛార్జి వేమిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రసూన స్థానిక వైసిపి నాయకులు వారి వెంట ఉన్నారు.

ప్రజాసేవకే రాజకీయాలకొచ్చాం..



అభివాదం చేస్తున్న టిడిపి అభ్యర్థులు, నేతలు

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. సోమవారం వింజమూరు మండలం బొమ్మలాచెరువు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇరువురి నేతలు మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటే పరిశ్రమలు వస్తాయని ఉపాధి దొరుకుతుందని రాజధాని నిర్మాణం జరుగుతుందని పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని అభివృద్ధి జరుగుతుందని బాబు పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. రాక్షస పాలనను అంతమొందించి సువర్ణ యుగం తీసుకొద్దామని పిలుపునిచ్చారు. కనుక వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టిడిపి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సేవ చేసే ఇద్దరు సేవకులు దొరకడం మన అదృష్టమన్నారు. వారి నాయకత్వాన్ని బల పరిచేందుకు వైసిపిని వీడి తెలుగుదేశంలో చేరినట్లు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్‌ను గెలిపించుకుంటే వారి నాయకత్వంలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని సంక్షేమాన్ని చూడవచ్చున్నారు. ఉదయగిరి సస్యశ్యామలం అవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంతకుమారి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంఎల్ఏలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, జనసేన ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కొట్టే వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి, బొబ్బూరి వెంగళరావు, 8 మండలాల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల ఉపసంహరణ

- ఎన్నికల బరిలో 13 మంది

ప్రజాశక్తి-కావలి

నామినేషన్‌ల ఉపసంహరణ అనంతరం సోమవారం కావలి ఎం.ఎల్.ఎ. బరిలో 13మంది అభ్యర్థులు రంగంలో నిలిచారని, వారికీ గుర్తులు కేటాయించామని కావలి ఆర్.డి.ఒ., రిటర్నింగ్ అధికారి శీనా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణ, పోకల రఘువర్మ (చంటి)అనే ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. రంగంలో ఉన్న అభ్యర్థులు జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి (బాటరీ టార్చ్), రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కరిస్ట్) అభ్యర్థి యెల్లు సాల్మన్‌కి (రింగ్),

పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి సబ్బెళ్ల విజయభాస్కర్ రెడ్డికి (టెలివిజన్), స్వతంత్ర అభ్యర్థి అనుమాలుశెట్టి హరిప్రసాద్ రావుకి(డైమండ్) గర్రె సురేష్‌కు (బకెట్), దేవరపల్లి క్రిష్ణా రెడ్డికి (రోడ్డు రోలర్), పసుపులేటి సుధాకర్‌కి (గాజు గ్లాస్), వాయిల తిరుపతికి (మంచం), విడవల పాటి శ్రీనివాసులుకు (సిసిటీవి కెమెరా) గుర్తులను కేటాయించారు. ఇక గుర్తింపు పార్టీల అభ్యర్థులు బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి గుంజి వెంకటేశ్వర్లు (ఏనుగు), టిడిపి అభ్యర్థి దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి (సైకిల్), కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ (హస్తం), వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి (సీలింగ్ ఫ్యాన్) గుర్తులను కేటాయించారు.

ఎన్నికల్లో ఫ్యామిలీ ప్యాక్..!

ప్రచారంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాల్లో వింతలు విచిత్రాలు జరుగుతుంటాయి..ఎండముఖమే చూడని వ్యక్తులు ఇప్పుడు బయటకొస్తున్నారు.. తమ కుటుంబ సభ్యుల విజయం కోసం ఎండను సైతం లెక్క చేయకుండా తిరుగుతున్నారు. అమ్మా, అయ్యా, తాతా, అక్కా అంటూ ప్రేమలు కురిపిస్తున్నారు. సాధారణంగా అసలు ఎవ్వరూ వారిని కలవడానికి కూడా వీలుకాదు.. ఇప్పుడు వారే ఇంటింటికి వచ్చి వంగి వంగి దండాలు పెడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పెద్ద వ్యాపారులు, బడా బిజినెస్ మ్యాన్లు, వేల , వందల కోట్లకు అధిపతులు పోటీ పడుతున్నారు. ఇంటి ముందు పది కార్లు, బంగ్లాలు, నౌకర్లు, ఏసి తప్ప, ఎండకు తిరగని వ్యక్తులు ఇప్పుడు తిరుగుతున్నారు. ఎంపి అభ్యర్థులు ప్రముఖ కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు నుంచి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పోటీ చేస్తున్నారు. ప్రశాంతిరెడ్డి కుమారుడు, కుమార్తె, కోవూరులోనూ, జిల్లా వ్యాపితంగా తిరుగుతున్నారు. ప్రశాంతిరెడ్డి కుమారుడు అర్జున్‌రెడ్డి, కుమార్తె నీలిమారెడ్డి అంతా తామై తిరుగుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేమిరెడ్డి దంపతులను గెలిపించాలని కోరుతున్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కుమారుడు రంజిత్‌రెడ్డితోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఓటర్లను కలుస్తున్నారు. వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి విజయంకోసం ఆయన భార్య సునందరెడ్డి , కుమార్తె నేహారెడ్డిలు నెల్లూరుతోపాటు, జిల్లా వ్యాపితంగా ఎండను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి తిరిగి ఓట్లు అడుగుతున్నారు. మహిళలతో కలియ తిరుగుతున్నారు. నెల్లూరునగరంలో టిడిపి అభ్యర్థి పి.నారాయణ కోసం భార్య రమాదేవి, కుమార్తెలు శరణి, సిందూరలు నగరంలోని ప్రతి ఇంటింటికి తిరిగి తన తండ్రిని గెలిపించాలని కోరుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలుపు కోసం కుటుంబం అంతా కలియ తిరుగుతోంది . కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కోడలు సోమిరెడ్డి శృతి, కుమార్తె సింధు నియోజకవర్గంలో ఎండను సైతం లెక్క చేయకుండా ఓటర్లను కలుస్తున్నారు. వైసిపి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె కాకాణి పూజిత నియోజకవర్గంలో ప్రతి ఇల్లు తిరుగుతున్నారు. నెల్లూరు రూరలో టిడిపి అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి భార్య, ఇద్దరు కుమార్తెలు సుమారు మూడు నెలల నుంచి ఇంటింటికి తిరుగుతున్నారు. ఆత్మకూరులో వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి భార్య, పిల్లలు ప్రచారం చేస్తున్నారు. ఉదయగిరిలో టిడిపి అభ్యర్థి కాకార్ల సురేష్ కుటుంబం, వైసిపి అభ్యర్థి రాజారెడ్డి కుటుంబం ప్రచారం చేస్తున్నారు. కావలిలోనూ కావ్య కృష్ణారెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. ఏసి గదుల నుంచి బయటకు రాని కుటుంబ సభ్యులు తన వాళ్ల కోసం తిరుగుతున్నారు. ఎవరిని ప్రజలు ఎలా ఆదరిస్తారో చూడాలి.


సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కుమార్తె సింధు



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమార్తె నీలిమా రెడ్డి



విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి



పార్లమెంట్‌లో గతం కాంగ్రెస్‌దే..!

13సార్లు జయకేతనం
1952-2014 ఎన్నికల రివ్యూ



పనబాక లక్ష్మీ | మేకపాటి రాజమోహన్‌రెడ్డి | ఆదాల ప్రభాకర్‌రెడ్డి | ఉక్కాల రాజేశ్వరమ్మ

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉంది. 1952 నుంచి ఈ నియోజకవర్గం ఎస్‌సిలకు కేటాయించారు. 2009లో జనరల్ స్థానంగా మారింది. 20 సార్లు లోకసభ ఎన్నికలు జరిగితే అందులో 13 సార్లు కాంగ్రెస్ పార్టీ జయకేతం ఎగురవేసింది. జిల్లాలో కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంక్ ఉంది.2014 ఎన్నికల నాడు రాష్ట్ర విభజన విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం పార్టీని ముంచేసింది. కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు వైసిపికి బదిలీ అయింది. మూడు సార్లు టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. ఆరు సార్లు సిపిఎం పోటీ పడింది. ప్రస్తుతం కాంగ్రెస్, టిడిపి, వైసిపి అభ్యర్థులు పోటీ పడుతున్నారు. విజయం ఎవరి వరిస్తుందో చూడాలి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు పార్లమెంట్ రాష్ట్రంలోనే ప్రత్యేకతమైనది. ఇక్కడ ఒక సామాజిక వర్గం బలమైనదిగా ఉన్నప్పటికీ 1952 నుంచి నియోజకవర్గం ఏర్పడింది. 1962 నుంచి దీనిని ఎస్‌సిలకు కేటాయించారు. 2009లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పునర్ విభజన కారణంగా దీనిని జనరల్ స్థానంగా మార్పు చేశారు. ఈ పార్లమెంట్‌లో సుమారు 20 సార్లు లోక్ సభ ఎన్నికలు జరిగాయి. అందులో 13 సార్లు కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించింది. మూడు సార్లు టిడిపి గెలిచింది. మరో మూడు సార్లు వైసిపి. ఒకసారి ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. ఆరు సార్లు సిపిఎం అభ్యర్థులు పోటీ పడ్డారు. 1952లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బెజవాడ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి వి. రాఘవయ్య కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు. తొలిసారి జరిగిన ఈ ఎన్నికల్లో బలమైన సామాజికవర్గం నుంచి వచ్చిన రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్‌గా 1787 ఓట్లతో విజయం సాధించారు. 1957లో పార్లమెంట్‌లో విచిత్ర పరిస్థితి వచ్చింది. నెల్లూరు పార్లమెంట్ నుంచి ఇద్దరు అభ్యర్థులు రంగంలో దిగారు. ఈ ఎన్నికల్లో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు నెల్లూరు నుంచి గెలిచారు. బి.అంజనప్ప (కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి నానాదాస్‌పై 1,07,827 ఓట్లతో విజయం సాధించారు. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎల్.ఎస్,రెడ్డి ప్రజా పార్టీ అభ్యర్థి కె. వెంకటరంగం పై 1,10,698 ఓట్లతో విజయం సాధించారు. 1962లో బి. అంజనప్ప (కాంగ్రెస్) స్వతంత్ర పార్టీ అభ్యర్థి ఎం. రామకృష్ణయ్య పై 71,905 ఓట్లతో విజయం సాధించారు. 1967 బి.అంజనప్ప(కాంగ్రెస్) ఇండిపెండెంట్ అభ్యర్థి ఇవి చిన్నయ్యపై 16,983 ఓట్లతో విజయం సాధించారు. 1971లో డి.కామాక్షయ్య (కాంగ్రెస్) బిజెఎస్ అభ్యర్థి బంగారు లక్ష్మణ్‌పై 1,73,934 ఓట్లతో విజయం సాధించారు. 1977లో డి.కామక్షయ్య (కాంగ్రెస్) సిపిఎం అభ్యర్థి టిపి భానురాజుపై 1,42,780 ఓట్లతో విజయం సాధించారు. 1980లో డి. కామక్షయ్య (కాంగ్రెస్.ఐ) సిపిఎం అభ్యర్థి టిపి భానురాజుపై 2,22,039 ఓట్లతో విజయం సాధించారు. అప్పటి వరకు కాంగ్రెస్, సిపిఎంల మధ్య పోటీ జరిగేది. 1983 జూన్‌లో ఉప ఎన్నికలు వచ్చాయి. అప్పుడే ఎన్‌టి రామారావు టిడిపిని ఏర్పాటు చేశారు. పసల పెంచలయ్య (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి ఎం. రామకృష్ణయ్య పై 1,22,039 ఓట్లతో విజయం సాధించారు. 1984లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పసల పెంచలయ్య (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి ఓ.వి సుబ్బయ్య 53,551 ఓట్లతో విజయం సాధించారు. 1989 ఎన్నికల్లో పుచ్చల పల్లి పెంచల య్య (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి ఎం. నాగభూషణమ్మ పై 51939 ఓట్లతో గెలిచారు. 1991 లో కుడుమల పద్మశ్రీ (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి ఎం. నాగ భూషణమ్మపై 44,527 ఓట్లతో విజయం సాధించారు. 1996లో అప్పుడే రాజకీ యాల్లో పనబాక లక్ష్మీ వచ్చారు . పనబాక లక్ష్మీ (కాంగ్రెస్) సిపిఎం అభ్యర్థి టిడిపి భానురాజుపై 68,185 ఓట్లు వచ్చాయి. 1998 పనబాక లక్ష్మీ (కాంగ్రెస్) సిపిఎం అభ్యర్థి బి.స్వర్ణలత పై 46453 ఓట్లతో విజయం సాధించారు. 1999లో ఉక్కాల రాజేశ్వరమ్మ (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి పనబాక లక్ష్మీపై 40,550 ఓట్లతో విజయం సాధించారు. 2004లో పనబాక లక్ష్మీ (కాంగ్రెస్) బిజెపి అభ్యర్థి కె. బాలకొండయ్యపై 1,28,224 ఓట్లతో గెలిచారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ఈ నియోకవర్గాన్ని జనరల్‌గా మార్పు చేశారు. ఆ ఎన్నికల్లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి వంటేరు వేణు గోపాల్‌రెడ్డి 54,993 ఓట్లతో గెలిచారు. 2012 ఉప ఎన్నికల్లో మేకపాటి రాజ మోహన్‌రెడ్డి (వైఎస్ఆర్‌సి) కాంగ్రెస్ అభ్యర్థి టి. సుబ్బిరామిరెడ్డిపై 2,19,745 ఓట్లతో గెలిచారు. అప్పట్లో సిపిఎం తరపున పోటీచేసిన చంద్ర రాజగోపాల్‌కు 17,952 ఓట్లు వచ్చాయి. 2014 ఎన్నికల్లో మేకపాటి రాజ మోహన్‌రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పై 13,478 ఓట్లతో విజయం సాధిం చారు. 2019 ఎన్నికల్లో ఆదాల ప్రభాకర్ రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి బీద మస్తాన్ రావుపై 1,48,లక్షల మెజార్టీ సాధించారు. సిసిఎం అభ్యర్థి చంద్ర రాజగోపాల్‌కు 18, 830 ఓట్లు వచ్చాయి. మొత్తం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. 13 సార్లు పార్టీ నెల్లూరు పార్లమెంట్‌ను సొంతం చేసు కుంది. ఇప్పుడు మరోసారి కాంగ్రెస్ పార్టీ పోటీపడుతోంది. ఇండియా బ్లాక్ తరపున సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, విసికె పార్టీల పొత్తుతో ముందుకు వస్తుంది. నెల్లూరు కాంగ్రెస్ అభ్యర్థి కొప్పొలు రాజు, వైసిపి నుంచి విజయసాయిరెడ్డి, టిడిపి నుంచి వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి పోటీ పడుతున్నారు. విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.

చందలూరుపాడులో హోరాహోరీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చందులూరుపాడు గ్రామంలో రానున్న ఎన్నికలకు ఇరువర్గాలు తీవ్రంగా పావులు కదుపుతున్నాయి. టిడిపి తరఫున చిన్న మధుసూదన్ రావు, వైసిపి తరఫున బొమ్మంచు బలరామయ్య వర్గాలు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. 550 ఓటర్లు ఉన్న ఈ గ్రామంలో ఎన్నికల సమయానికి 450 ఓట్ల వరకు పోలయ్యే అవకాశముంది ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికలలోను టిడిపి మెజారిటీ సాధించగా ఈ ఎన్నికలలో ఎలాగైనా వైసిపి తన ఆదిత్యాన్ని చూపుకోవాలని ప్రయత్నాలు సాగిస్తుంది. మధుసూదన్ రావును గ్రామంలో అన్ని కుటుంబాల వారికి తమకు అవసరమైన పనులను చేస్తూ సహాయకారిగా ఉండడంతో ప్రజలు మధుసూదన్ రావు వెంట వెళుతున్నారు. కానీ, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయాలకు ఏర్పాటు చేయడం ఆ గ్రామం నుంచి 9మంది ఉద్యోగాలు పొందడంతో వారు వైసిపికి ఓటు వేస్తే, 50 ఓట్ల వరకు నష్టపోతారని తెలుస్తోంది. దాంతో ఏ పార్టీ మెజారిటీ సాధిస్తుందో అని నాయకులు పావులు కదుపుతున్నారు. మండలంలో గత ఎన్నికలలో మండలం మొత్తం వైసిపి మెజారిటీ సాధించగా చందులూరుపాడులో మాత్రం టిడిపి మెజారిటీ సాధించింది. గ్రామంలో యాదవ, తొగట సామాజికవర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఉండడం మిగిలిన కులాలు తక్కువగా ఉండడంతో ఈ రెండు కులాల ఆధిపత్యం గ్రామంలో కొనసాగుతుంది. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, ప్రభుత్వంపై వ్యతిరేకత మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలలో గ్రామం ఎటువైపుకు మగ్గుతుందని గ్రామస్తులతో పాటు మండల ప్రజలు కూడా చర్చించుకున్నారు.

మామ కోసం అల్లుడు ప్రచారం

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 3వ వార్డులో వార్డు ఇన్‌ఛార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం ఓటర్లను అభ్యర్థిస్తూ ఎంఎల్ఏ అల్లుడు అఖిలేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం అందరినీ ఆకట్టుకుం టుంది. ఇంటింటికీ తిరిగి ఈ ఐదేళ్ల కాలంలో కావలి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ సామాన్యుల సంక్షేమ ప్రభుత్వాన్ని మరలా తెచ్చుకోవాలన్నారు. ఎంఎల్ఏగా ప్రతాప్‌కుమార్ రెడ్డిని, ఎంపిగా విజయసాయిరెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పద్మనాభరెడ్డి, నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ ధనమ్మ, వైసిపి నాయకులు నాయబ్, నవాజ్ ఖాన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర నాయుడుకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి పి.ఎస్.ఆర్. ఛారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో, వైద్య నిపుణులు, ప్రజావైద్యులు, డాక్టర్ ఎన్.ప్రభాకర నాయుడు అనారోగ్యంతో నెల్లూరు బొల్లినేని హాస్పిటల్‌లో వైద్యం పొంది, కొంతకాలం, విశ్రాంతి తీసుకొని మరల కావలిలోని, ఆసుపత్రి, వైద్య విధి నిర్వహణకు హాజరై, హుషారుగా రోగులకు చికిత్స అందిస్తున్న శుభ సందర్భంలో కావలిలోని వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు డాక్టర్‌ను కలిసి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, కావలి డివిజన్ పిఎంపి అసోసియేషన్ పి వి రమణయ్య, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ, మొఘల్ సలీం బేగ్, రత్నమ్మ ఫౌండేషన్ ఎం.వి.ఎస్ ప్రసాద్ రావు, ప్రియ దర్శిని మహిళా మండలి


పరామర్శిస్తున్న స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు

షేక్ ఖాదర్ బీ, విశ్రాంత ఉపతహశీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్, అలీం, టైమ్ టుహెల్ప్ నందిపాటి రమేష్, గుడ్‌మెన్ ఆర్గనైజేషన్ బ్రహ్మయ్య, ఘంటసాల రామచంద్రయ్య, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ దామ మధుసూదన్ రావు, విజయ్ భారత్ ట్రస్ట్, వనజ, పి.ఆర్.ఒ. ఆనంద్ తదితరులున్నారు.



గిరిజనులకు భోజనం వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు కిశోర్ – ప్రియాంక దంపతుల కుమారుడు విఘ్నత్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలందరికీ చికెన్‌తో భోజనం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నేడు పుట్టినరోజు జరుపుకుం టున్న బాబు విఘ్నత్,తాతయ్య రమేష్, అమ్మ నాన్న కిశోర్ – ప్రియాంక, పెద్దమ్మ పెద్దనాన్న శ్రీనివాస్ – మృదుల, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

'ఇండియా బ్లాక్' అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఇండియా బ్లాక్ బలపరిచిన సిపిఎం ఎంఎల్ఎ అభ్యర్థి మూలం రమేష్‌ను సుత్తి కొడవలి నక్షత్రంపై, నెల్లూరు ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు హస్తం గుర్తులకు తమ అమూల్యమైన ఓట్లను వేసి గెలిపించాలని కోరుతూ 49, 50 డివిజన్లలో సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, నాయకులు మల్లె సింహగిరి, పూడిపర్తి జనార్దన్, అట్లా అనిల్, నూకలపాటి మోహన్, గండవరపు బుజ్జయ్య, గండవరపు శ్రీనివాసులు, యగ్గోలు భాస్కర్, యగ్గోలు వనవాసులు, శ్రీపతి నరసయ్య, గరికపాటి సురేష్, అశోక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

కావలి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆదేశాల మేరకు మండల లోక్ అదాలత్ లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్ సోమవారం నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై, అక్కడ ఉన్న ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచిగా మెలగాలి, మార్పు రావాలని, ప్రభుత్వం వారు అందిస్తున్న ఉపాధి అవకాశాలు వినియోగించుకొని గౌరవంగా జీవితం గడపాలని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, న్యాయ వాదులు కె.చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.సాయి క్రిష్ణ, జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



మండల కేంద్రం (రహమతాబాద్)లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజారహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాలో సోమవారం భక్తుల స్థానికుల సౌకర్యార్థం నూతన వాటర్ ప్లాంట్‌ను దర్గా ఇ.ఒ. షేక్ మొహమ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర నాసిక్‌కు చెందిన సయ్యద్ షమీం భాను అనే భక్తురాలు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు రూ.1,70,000 అందించారని మిగతా సామగ్రిని దర్గా తరపున ఏర్పాటు చేసి సోమవారం ఈ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించామన్నారు. స్థానికులు భక్తులకు చల్లటి తాగునీరు త్రాగడానికి ఉచితంగా అందిస్తామని, అలాగే ఒక లీటర్ చల్లటి తాగునీరు నామమాత్రపు ఛార్జ్ రూ.2 అందిస్తామన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని స్థానికులు భక్తులు సద్వినియోగ పరుచుకోని దర్గా అభివృద్ధికి సహకరించాలని ఇ.ఒ. తెలిపారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే దర్గాలో భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేశామని, రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో దర్గా అసిస్టెంట్ ఇ.ఒ. షేక్ షరీఫ్, అకౌంటెంట్ ఖాజా హుస్సేన్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీద రవిచంద్ర

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం..

ప్రజాశక్తి-కావలి

ఆర్యవైశ్యులకు టిడిపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. ఆదివారం రాత్రి కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణ మండపంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగుంట అలేఖ్య అధ్యక్షతన జరిగిన ఆర్యవైశ్యుల, వ్యాపార వర్గాల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య నాయకుడు, కావలి పట్టణ మాజీ మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎఎంసి ఛైర్మన్ గ్రంధి యానాది శెట్టి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 70ఏళ్ల కావలి చరిత్రలో ఎంఎల్ఎ ప్రతాప్ రెడ్డి చేసిన అరాచకం, దోపిడీ మరెవ్వరు చేయలేదన్నారు. అక్రమణలతో కావలి వరద పట్టణంగా మారబోతుందన్నారు. అధికారులు సైతం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-సీతారామపురం


విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరికలు

ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఆదరణకు ఆకర్షితులై వ ం ం ం ం ం రి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకునేందుకు వైసిపిలో చేరామని మండల టిడిపి నాయకుడు మాజీ ఎంపిపి నేలటూరి అబ్రహం, టిడిపి నాయకుడు, ఆది చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఆదినారాయణ రావు, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిడతల ఆనంద్ ప్రసాద్ తెలిపారు. సోమవారం దుత్తలూరు లోని వైసిపి కార్యాలయంలో నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి వేణుబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువనేత మేకపాటి అభినవ్ రెడ్డిల సమక్షంలో వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ విజయసాయిరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయ రెడ్డి, ఉదయగిరి మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, సీతారామపురం మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, నియోజకవర్గ వైసిపి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కల్లూరు రాజారెడ్డి, సర్పంచులు మునగల రామచంద్ర రెడ్డి, చెప్పిడి తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, మద్దినేని శ్రీనివాసులు, రామ్మోహన్ రెడ్డి, పిడతల ప్రభాకర్, పిడుగు నవీన్, మంకెన శీను, గిరి, శ్రీహరి రాజు, సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంగం

మండల కేంద్రంలో వైసిపీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. తొలుత బస్ స్టాండ్ సెంటర్ నుండి బ్యారేజీ, ఎస్‌సి కాలనీ వైపు నడుచుకుంటూ వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ ప్రజల తో సరదాగా మాట్లాడారు. అనంతరం సంగం బస్టాండ్ సెంటర్లో టీ దుకాణం వద్ద కూర్చుని టీ తాగి ప్రజలతో కాసేపు ముచ్చటించారు.అక్కడి నుండి కొత్తూరు ప్రాంతం వైపు వెళ్లి ఓ టిఫిన్ దుకాణం వద్ద ఆగి వడలు తింటూ దుకాణం యజమానురాలితో మాట్లాడి సందడి చేశారు. అనంతరం చేనేత కార్మికుల కాలనీకి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దుగ్గి అనిల్ కుమార్, యువజన విభాగం నాయకులు జనార్దన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, చంద్రా రెడ్డి, మధన్ మోహన్ రెడ్డి, రామారావు, రాంబాబు,డాక్టర్ ప్రణీత్, శ్రీకోలను వైసిపీ నాయకులు కోటి రెడ్డి, జహంగీర్, వేణు, పోలిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం మండలం తరుణవాయి గ్రామంలోని దాసరిపాలెంలో మాజీ జెడ్‌పిటిసి తుంగా ఇందూధర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డిలను గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని 99శాతం అమలు చేశారని, ప్రస్తుతం విడుదల చేసిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు ఎంతో వరమని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తుంగా కార్తీక్ రెడ్డి,బాల నాయుడు, కోటా రెడ్డి, మురళి, డేగా కిష్టయ్య, గంటా నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీలోని వైసిపి ముఖ్య నేతలు బోగోలు పంచాయతీ అరవపాలెం 11వ వార్డు వైసిపి మెంబర్‌గా పోటీ చేసిన అభ్యర్థి మల్లి రాధిక, గండే సునీల్, సిసింద్రీ, సెల్వరాజ్, జాస్మిన్, దాయిలు లక్ష్మీ, తదితరులు ఏనుగులబావి పంచాయతీ నుండి 15 కుటుంబాలు వైసిపిని వీడి సోమవారం టిడిపిలో చేరారు. టిడిపి బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, బోగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వీరికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్ బాబు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి లక్కాకుల మాధవరావు, సీనియర్ నాయకులు తిరుమలేష్, కప్పరాలతిప్ప టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు గ్రామంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారంలో అనంతసాగరం మండలం ఆమని చిరువెళ్ల గ్రామ ఉప సర్పంచ్ రాధమ్మ, మాజీ సర్పంచ్ వై.రమణా రెడ్డి, ఎం.రమణా రెడ్డి, జి పెద్ద నరసింహులు, జి సుబ్బారాయుడు, బి.రాజు, మరో 50ముస్లిం మైనారిటీ వైసిపి కుటుంబాలు వైసిపి నాయకులు కార్యకర్తలు ఆనం సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అనంతసాగరం మండల నాయకులు మెట్టుకూరు కృష్ణా రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి రూరల్ : పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమ్ములు చేస్తున్నట్లు సర్వాయపాలెం మాజీ సర్పంచ్ గుడిపల్లి నారయ్య తెలిపారు. మండల పరిధిలోని సర్వాయపాలెం, మాతినేనివారిపాలెంలో టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయపాలెం మాజీ సర్పంచ్ గుడిపల్లి నారయ్య మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సర్వాయపాలెం పంచాయతీలోని ప్రతిఒక్కరూ కావలి నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోర్ల చెంచయ్య, గుడిపల్లి జగదీష్, నాయకులు వెంకటేశ్వర్లు, జంపాని సీనయ్య, తిరుపతి స్వామి, వసంతయ్య, రవి, వెంకయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని 35వ వార్డు నుండి 150 వైసిపి కుటుంబాల వారు టిడిపిలో చేరారు. 35వ వార్డు నాయకులు బండ్ల తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్.శ్రీనివాసులురెడ్డి, మొద్దులూరి కొండయ్య పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో యలమల నరసింహారావు, బండి దుర్గ, జడపల్లి బాలాజీ, జడపల్లి పొట్టెమ్మ, నీరుకట్టు ఆనందరావు, ఉన్నంవరమ్మ, మందా కోటమ్మ, మందా చిన కోటయ్య, తదితర 150 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి మండలం టిడిపి ఆధ్వర్యంలో గంగుల వారి చెరువుపల్లి గ్రామ సీనియర్ నాయకులు అనంతశెట్టి ఏడుకొండలు, సర్పంచ్ బి బాల కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ పాపిశెట్టి సుబ్బరాయుడు సారథ్యంలో గంగుల వారి చెరువు పల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసిపిని వీడి మండల కన్వీనర్ బయన్న సారథ్యంలో టిడిపిలో చేరారు. అదేవిధంగా నేలటూరు పెండ్యాల లక్ష్మీనారాయణ ఆయన అనుచరులు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ వింజమూరు మండల కేంద్రంలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం కండువాలు కప్పి సాధరంగా ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీమంతులైన ఉమ్మడి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ నాయకత్వాన్ని బలపరిచేందుకు వైసిపి వీడి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని రెండు పర్యాయాలు తెలుగుదేశం హయాంలోనే ఉదయగిరి అభివృద్ధి జరిగిందని అందువల్ల టిడిపి వస్తేనే ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని, వారిని బలపరిచేందుకు పార్టీలో చేరినట్లు తెలిపారు.

డిగ్రీ పరీక్షల్లో నలుగురు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో సోమవారం జరిగిన డిగ్రీ పరీక్షల్లో నలుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్.ఆర్.మధుమతి ఓ ప్రకటన తెలియజేశారు.ఉదయం జరిగిన డిగ్రీ ఐదో, ఆరవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 7682 మంది విద్యార్థులకు గాను 6925 మంది హాజరు కాగా 757 మంది గైర్హాజర య్యారు. మధ్యాహ్నం జరిగిన నాల్గవ సెమిస్టరు పరీక్షల్లో మొత్తం 4992 మంది విద్యార్థులకు గాను 4677 మంది హాజరు కాగా 315 మంది గైర్హాజరు కాగా పరీక్ష ఎన్ బి కే ఆర్ డిగ్రీ కళాశాల విద్యానగర్‌లో ఇద్దరు విద్యార్థులు, వివేకానంద డిగ్రీ కళాశాల నెల్లూరు లో ఒక విద్యార్థి, జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలిలో ఒక విద్యార్థి డిబార్ అయినట్లు తెలిపారు.



బీద రవిచంద్ర పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి తనయుడు మాగుంట విజయ్ బాబు ఇటీవల మృతిచెందాడు. నెల్లూరు నగరం, మాగుంట లేఅవుట్ లోని వారి నివాసంలో మాగుంట విజయ్ బాబు చిత్రపటానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సోమవారం నివాళు లు అర్పించారు.అనంతరం కావలి మాజీ శాసనసభ్యులు మాగుంట పార్వత ˆమ్మను వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతో పాటు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, సీనియర్ నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులున్నారు.

ఇసుకాసురలను తరిమి కొట్టండి

ప్రజాశక్తి-కోవూరు




మాట్లాడుతున్న కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నియోజకవర్గానికి ఉచిత ఇసుక ఇచ్చే పాలకులు కావాలా.. ఇసుక దోచుకొనే పాలకులు కావాలా అంటూ కోవూరు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశ్నించారు. ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం, మినలగల్లు, పంచేడు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రశాంతి రెడ్డికి టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు బ్రహ్మరధం పట్టారు. అనంతరం గ్రామ సమస్యలపై స్థానికులతో కలిసి ఆమె చర్చించారు. సాగునీటి కాలువలలో పూడికతీత, రోడ్లు మంచినీటి సమస్యలపై గ్రామస్తుల విన్నపాలు సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఉచిత ఇసుక ఇచ్చే పాలకులు కావాలా.. ఇసుక దోచుకొనే పాలకులు కావాలా అంటూ ప్రశ్నించారు. ప్రగతి పధంలో ముందుకు పోవాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక చేయనున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి మినగల్లు పంచేడు గ్రామస్తులకు వివరించారు. సంక్షేమానికి పెద్దపీట వేసే తెలుగుదేశం పార్టీ కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా అయిన తనను నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఓటర్లకు మనవి చేశారు. కార్యక్రమంలో సూరా శ్రీనివాసరెడ్డి, సూరా ప్రదీప్, జొన్నవాడ ప్రసాద్, వింజం మహేష్, ఆండీ శివకుమార్, చేవూరు వినయ్ నారాయణ, సుబ్బారెడ్డి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి–అనంతసాగరం



ప్రచారంలో ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్య మని ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆమెని చిరువెల్ల, వెంగంపల్లి, కొత్తూరు, ఇనుగులూరు, దేవరాయపల్లి బిట్ వన్, చాపరాలపల్లి, గోగులపల్లి, వడ్డీ పాలెం, అగ్రహారం, బొమ్మవరం గ్రామాలలో సోమవారం మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు విక్రమ్‌రెడ్డికి నుదుటన తిలకందిద్ది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు ఆయన వివరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఐదు సంవత్సరాలలో గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులు గురించి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ రాపూరు వెంకట సుబ్బారెడ్డి, జిల్లా వైసిపి సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు అక్కలరెడ్డి అంకిరెడ్డి, సంపూర్ణమ్మ, రాపూరు సుందర రామిరెడ్డి, రవీంద్రారెడ్డి, బడ్రెడ్డి జనార్ధన్ రెడ్డి, బట్రెడ్డి నాగేందర్ రెడ్డి, ఎద్దుల శ్రీనివాస్ రెడ్డి, కేతా రామకృష్ణారెడ్డి, పెంచల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శోభ, లక్ష్మీదేవి, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సానా నారాయణరెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆపరేషన్‌కు చేయూత

ప్రజాశక్తి-మనుబోలు



మండలంలోని గోవిందరాజపురంకు చెందిన ఓ చిన్నారికి తలలో నీరు చేరి ఇబ్బంది పడుతుంది. ఓ చిన్నారికి దాతల సాయంతో గ్రామ ఉపసర్పంచ్ తులసీరామ్ యాదవ్ ఆపరేషన్ చేయించాడు. సోమవారం ఆయన ఆస్పత్రిలో చిన్నారిని పరామర్శిం చారు. మండలంలోని గోవింద రాజపురం గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల చిన్నారి పసుపులేటి శ్రావ్య తలలో నీరు చేరి తీవ్ర అస్వస్థతకు గురైంది. పాప తల్లిదండ్రుల పేదవారు కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉప సర్పంచ్ ఆవుల తులసీ రామ్ యాదవ్ ఆశ్రయించారు. హాస్పిటల్లో వైద్య పరీక్షలు చేయించారు. పాపకి ఆపరేషన్ చేయిస్తే ఆరోగ్యం బాగా అవుతుందని అందుకు రూ.50 వేలు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో ఈ విషయాన్ని తన తోటి వారికి దృష్టికి తీసుకుపోయారు. వారు స్పందించారు. సాయం చేయడానికి వైసిపి నాయకులు కడివేటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోవూరు అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి గుండుబోయిన వెంకటరమణయ్య డాబా హోటల్ యజమాని ప్రశాంత్ బిపిఎల్ పెట్రోల్ బంక్ యజమాని శ్రీనివాసులు ముందుకు వచ్చి వారంతా కలిసి ఆర్థిక సాయం గా 50వేల రూపాయల నగదును అందజేశారు. సాయంతో ఆపరేషన్ చేసి చిన్నారిని కాపాడారు. చిన్నారికి ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీలో మైనార్టీ నాయకులు చేరిక

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి సోమవారం ఆమని చిరివెళ్ల ఎన్నికల ప్రచారం విచ్చేసిన సందర్భంగా సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్, వైసిపి నాయకులు రాపూరు సుందర రామిరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు ముస్లిం మైనార్టీ విక్రమ్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మేకపాటి పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు. కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు బట్రెడ్డి నాగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రతి మహిళకూ ఆడబిడ్డ నిధి..

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

టిడిపి ప్రభుత్వంలో మహిళలకు భద్రతతో పాటు రక్షణ ఉంటుందని టిడిపి అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకూ ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు ఇంటికే అందిస్తారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకూ సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికీ సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. వైసిపి అధికారంలోకి రాకముందు నిత్యావసర ధరలు ఎలా ఉన్నాయి ? వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు ఎలా పెరిగాయో ఒక్కసారి ఆలోచించా లన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నానన్నారు.తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.



కాకాణి పూజితకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

కాకాణి పూజిత ప్రచారం

ప్రజాశక్తి-మనుబోలు

తన తండ్రిని గెలిపించాలని కాకాణి పూజితమ్మ ఓటర్లను కోరారు. మనుబోలు మండలంలోని బద్దెవోలు గ్రామ పంచాయతీ లో సోమవారం మొదటి రోజు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు సర్పంచ్ శశి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించా లన్నారు. నియోజక వర్గంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు అన్ని రకాల మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించామన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ శశికుమార్ రెడ్డి, వైసిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, మన్నెమాల సాయి మోహన్ రెడ్డి, బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండల కేంద్రమైన మనుబోలులో టిడివి, జనసేన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థి సోమిరెడ్డి, వరప్రసాద్‌లకు ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, దండు శేఖర్ రెడ్డి, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నేహారెడ్డి

మహిళా సాధికారతకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : మహిళల ఆర్థిక సాధికారతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మహిళలు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా వైసిపి ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి పేర్కొన్నారు. ఆమె నగరంలో సోమవారం టైలరింగ్, బ్యూటీషియన్, ఇతర కోర్సుల్లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం, ముఖాముఖి కార్యక్రమంలో తల్లి సునంద రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్య్రం కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారిని ఆర్థిక చేయూత అందిస్తు న్నారన్నారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. నెల్లూరు ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కోప్షన్ కార్పొరేటర్ సయ్యద్ మొబీనా, వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, రాష్ట్ర కార్యదర్శి హిమబిందు, పార్టీ నేతలు మాధవి వర్మ, బెందాళం పద్మావతి ఉన్నారు.

టిడిపి అభ్యర్థులకు ఎంఆర్‌పిఎస్ మద్దతు

ప్రజాశక్తి-కందుకూరు : మే 13న జరగనున్న ఎన్నికల్లో టిడిపి కందుకూరు నియోజకవర్గంఅభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. కందుకూరు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం కందుకూరు నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి ఇంటింటికి తిరిగి గెలుపు కోసం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తా మన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింగరావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వర్ల దేవదాసు మాదిగ, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ గౌడ్ పేరు కాంతారావు మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు చదలవాడ కిట్టు మాదిగ, ఏలియ మాదిగ ప్రభాకర్ మాదిగ, బన్నీ మాదిగ, కిషోర్ మాదిగ ఉన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు : లింగ సముద్రం మండలం, పెంట్రాల పంచాయతీలోని చీమలపెంట గ్రామానికి చెందిన షేక్ కాజా, సిద్దాంపు శీను, వంశీ, యెహోవాన్, బందెల వినోద్, రవి, మోషే, జోసఫ్ కుటుంబాల వారు వైసిపి పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు..నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లినేని రమణయ్య, ముత్తులూరి సుధాకర్, సిహెచ్ దత్తాత్రి, మానికొండ బ్రహ్మయ్య గంగినేని మధు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :46వ డివిజన్ కార్పొరేటర్ వేదవతి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మిత్రమండలి వారి సహకారంతో నెల్లూరు విజయ మహల్ సెంటర్‌లో చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఎండలు తీవ్రత రోజురోజుకీ ఎక్కువ కావ్వుండటంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చేటువంటి ప్రజలు క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చలివేంద్రంలో మంచి నీటి, మజ్జిగ కూడా ఏర్పాటు చేశామని వీటిని చక్కగా ఉపయోగించుకోవాల్సిందిగా 45వ డివిజన్ కార్పొరేటర్ వేదవతి సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రత్నం బాలయ్య, శ్రీనివాసులు, వాసు, రమణ పాల్గొన్నారని శ్రీ నేతాజీ సుబ్బారెడ్డి తెలిపారు.

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలంలో సోమవారం నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచార రోడ్ షోను మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుత్తలూరు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను విజయ సాయిరెడ్డిని ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి జై సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు అభిమానులతో ఉన్నారు.

ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్‌లను చంపేశారు..

ప్రజాశక్తి-నెల్లూరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో కష్టపడి ఎస్‌సి,ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు రూపకల్పన చేస్తే ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోని వైసిపి ప్రభుత్వం తుంగలోతొక్కేసిందని నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులపేట, పెన్నా తీరం వెంబడి ఆయన,అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లగా వేల కోట్ల రూపాయలు ఎస్‌సి,ఎస్‌టిలకు చెందాల్సిన నిధులను వైసిపి ప్రభుత్వం పూర్తిగా పక్కదారి పట్టించిందన్నారు. తద్వారా దళితులకు ఆదివాసీలలో నిరుద్యోగం తాండవిస్తుందని తెలిపారు.

నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ మాట్లాడుతూ స్వాతంత్య్రం సాధించి 75 ఏళ్ల దాటిన దళితులలో పేదరికం ఇంకా తాండవిస్తుందన్నారు. ఉద్దే శపూర్వకంగానే వైసిపి, టిడిపి దళితులను పేదలను, బిసిలను, మైనారిటీ వర్గాలకు మాయ మాటలు చెప్పి, ఓటు బ్యాంకులుగా మార్చుకొని నగదు, మద్యం ఆశ చూపి వారి జీవితాలను దుర్భరం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో సారా వ్యతిరేక ఉద్యమానికి, అక్షరాస్యత ఉద్యమానికి శ్రీకారం చుట్టి ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన కొప్పాలు రాజు ఈ ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. అదే విధంగా ప్రతినిత్యం ప్రజాసమస్యల సాధన కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తూ గుర్తింపు పొందిన మూలం రమేష్ నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్నారన్నారు. మీడియా ఇన్‌ఛార్జ్ ,కాంగ్రెస్ నాయ కులు కె.సంజయ్ కుమార్, సుధీర్, సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, శోభన్, జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి నాయకులు మోహన్, సురేష్ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్

నెల్లూరు నగరంలోని రామయ్యబడి సెంటర్, మూలాపేట అలంకార్ సెంటర్, శివాలయం సెంటర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు రెహానాబేగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో చర్చీలు, మైనార్టీలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడులకు పాల్పడుతూ దేశంలో మత విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు.గతంలో నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడినప్పుడు సిపిఎంకు చెందిన కార్పొరేటర్లు చేసిన పోరాట ఫలితంగా తాగునీటి సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. ప్రజాపక్షాన నిలుస్తున్న సిపిఎంను ఈ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని పిలుపు నిచ్చారు. ప్రతి నిమిషం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాటం చేసే ఇండియా బ్లాక్ సిపిఎం నగర అభ్యర్థి మూలం రమేష్ నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నారని, ఆయన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం పై, మాజీ కలెక్టర్ కె.రాజు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారని, ఆయన ఎన్నికల గుర్తు హస్తంపై ఓటు వేసి గెలిపించ చాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నాయకులు కొండా ప్రసాద్, ఎన్.మాలకొండయ్య ఉన్నారు.

ఇండియా బ్లాక్ తరపున నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఎంపి కొప్పుల రాజును గెలిపించాలని కోరుతూ కనకమహల్ సెంటర్, సుబేదారు పేట, ఆర్.ఆర్ స్ట్రీట్, నర్తకి సెంటర్, ట్రంక్ రోడ్, జొన్నలగడ్డ వారి వీధి, తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. సిపిఎం నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, గూడూరు సి.పి.ఎం పార్టీ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు అధ్యక్షులు బి.వి రమణయ్య, సీనియర్ నాయకులు బి. చంద్రయ్య కె. మాధవరావు ఉన్నారు.

'మేడే'ను విజయవంతం చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు

ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఘనంగా జరుపుకునే కార్మికుల పండుగ మేడేను విజయవంతం చేయాలని ఎఐటియుసి, సిపిఐ నాయకులు కార్మికులకు పిలుపు ఇచ్చారు. సోమ వారం సాయంత్రం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐటియూసీ అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, వై ఆనంద్ మోహన్ మాట్లాడుతూ నిరంతరం కార్మికులు పడుతున్న కష్టాల పరిష్కారం కోసం చికాగో నగరంలో ఆనాటి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులు తమ రక్తంతో దుస్తులను ఏర్పాటు చేసి తిరుగుబాటు చేసిన సందర్భంగా ఆ పర్వదినాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ప్రతి సంవత్సరం మే 1న మేడేగా నిర్వహించుకుంటున్నారన్నారు. ఆ స్ఫూర్తితో నేటి వరకు దశాబ్దాలుగా కార్మికులు తమ హక్కుల సాధన కోసం నిరంతర ఉద్యమిస్తున్నారన్నారు.దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు చట్టాలు అమలు చేస్తూ కుట్రలు చేస్తున్నాయని అన్నారు. వాటిని తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా కార్మి కవర్గంపై ఉందన్నారు. సిపిఐ, ఏఐటియుసి నిరంతరం కార్మికుల పక్షాన అలు పెరగని ఉద్యమాలు చేస్తున్నాయని అన్నారు. ఐక్యంగా కార్మికుల తమ హక్కుల సాధన కోసం ఉద్యమిం చాలని పిలిపించారు. ఇదే తరుణంలో మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మికులకు సూచించారు. సిపిఐ నాయకులు ఎం.లక్ష్మీనారాయణ, ఉప్పుటూరు మాధవరావు ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

1న పింఛన్లు జమ

గుడ్లూరు :ఒకటో తారీకు ని అన్ని రకాల సామాజిక పింఛన్లు బ్యాంకు అకౌంట్‌లో జమ అవుతా యని ఎంపిడిఓ వై వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. బ్యాంకు అకౌంట్లు లేనివారికి ఆధార్ లింకు కాని వారికి స్థానిక సచివాలయం లాగిన్లు చూసి పింఛన్లు అందనివారందరికీ సచివాల యం ఉద్యోగులే పింఛన్లు అందించే విధంగా చర్యలు తీసు కుంటున్నట్లు ఎంపిడిఓ తెలి పారు. సచివాలయం బ్యాంకు దగ్గరకి పోలేని వృద్ధులకు అధికారులు నేరుగా ఇంటికి వెళ్లి పింఛను అందజేస్తారని తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

జిజిహెచ్ ఆవరణలో ఈ నెల 26వ తేదిన గుర్తు తెలియని మృతి చెందాడు. దర్గామిట్ట పోలీసు స్టేషన్ అధికారి ఇచ్చిన సమాచారం మేరకు మృతుడు (55) వయస్సు కలిగి ఉంటాడని, గోధుమరంగు, నలుపు నిలువు సారలు కలిగిన ఫుల్‌హ్యాండ్స్ చొక్క , గ్రే కలర్ నైట్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. తలకు తెలుపు, నలుపు జుట్టు కలిగి, కుడికాలుకు నల్లటి త్రాడు ఉందన్నారు. ఏదైనా ఆచూకి తెలిసిన వారు దర్గామిట్ట పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

టిడిపి అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం

కందుకూరు : టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ప్రచారం కొనసాగిస్తున్నారు. సోమవారం కందుకూరులోని 5వ వార్డు బందావనం, యువరాజ్ సినిమా థియేటర్ ప్రాంతం, సాయంత్రం మూడో వార్డు ఉప్పుచెరువులోని పాలిటెక్నిక్ కాలేజ్ ప్రాంతాల్లో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. తన భర్త ఇంటూరి నాగేశ్వరరావును ఆదరించాలని కోరారు. . మీ అందరికీ సేవ చేసే భాగ్యం కల్పించండి అంటూ స్థానికులతో మాట కలుపుతూ ప్రచారంలో అడుగులు వేశారు. అదేవిధంగా టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. వార్డు అధ్యక్షులు దాసరి ప్రమోద్, జంగాల రాఘవ, పాలేటి కోటేశ్వరరావు, గేరా నరేష్, సుదర్శి శ్యామ్, గేరా పవన్, పొనుగోటి రమేష్, ముప్ప వరపు వేణు, మనపాటి సుబ్బరాజు, భవనాశి వెంక టేశ్వర్లు, గుర్రం మధు, షేక్ కరీముల్లా, వేముల ఫణీంద్ర, మనోజ్, రుద్రబోయిన పోతురాజు, చల్లగుంట్ల బ్రహ్మయ్య, కందుల వెంకటరావు, మాధవ, ఇత్తడి సురేష్, శ్యామల, భవనాసి శిరీష, కంసాని మయూరి, షేక్ హజరతమ్మ, నందికనుమల లక్ష్మణరావు, గుమ్మా శివ, సంగా పాండురంగారావు పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ ఉన్నారు

